# చర్లపల్లిలో ఘనంగా కేటిఆర్ 49 వ జన్మదిన వేడుకలు

**మేడ్చల్మల్కాజ్ గిరిజిల్లా(జులై.25)జనసముద్రం న్యూస్ చర్లపల్లి:**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు 49వ జన్మదిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోజున చక్రిపురం చౌరస్తాలో కేటిఆర్ పుట్టినరోజు వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని టపాసులు కలిచి,కేక్ కట్ చేసి,స్వీట్ లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డప్పు గిరిబాబు,పాండాల శివకుమార్ గౌడ్,నేమూరి మహేష్ గౌడ్,సప్పిడి శ్రీనివాసరెడ్డి,బి.రాజు



గౌడ్,బి.శ్రీకాంత్ రెడ్డి,మరియు పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం అవసరమైన వసతులు కల్పిస్తాం
## -జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.25)**
**జనసముద్రం న్యూస్ శామీర్ పేట్:**
-మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో విద్యార్థులు ఉత్తమంగా చదివి భవిష్యత్‌లో మంచి ఫలితాలను సాధించాలన్నదే తన ఆశయమని,ఇందుకోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.గురువారం రోజున శామీర్‌పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి విజయ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్‌తో విద్యార్థుల సంఖ్య,తరగతి గదుల వివరాలు తెలుసుకున్నారు.
అదనపు తరగతి గదులు,మరుగుదొడ్లు అవసరమని హెడ్‌మాస్టర్ తెలిపిన నేపథ్యంలో,సంబంధిత ఇంజనీర్లతో అంచనాలు వేయించి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆపై విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, సిలబస్ ఎంతవరకు పూర్తయిందో,మధ్యాహ్న భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు మధ్యాహ్న



భోజనం బాగుందంటూ సమాధానం ఇచ్చారు.అనంతరం కలెక్టర్ పాఠశాల పరిసరాల్లో తిరిగి తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు.గంటల తరబడి బోధన జరగడంపై స్పందించిన కలెక్టర్ విద్యార్థులకు విషయాలు సులభంగా అర్థమయ్యేలా బోధించాలనే దిశగా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలి అంటూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాగా దారి న్యాయ సమ్మేళనం విజయవంతం చేయాలి
## ఢిల్లీ బీసీ సదస్సు బయలుదేరిన పోత్నక్



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా::**
రేపు 25వ తేదీన ఢిల్లీలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి డిపార్ట్మెంట్ "బాగాదారి న్యాయ సమ్మేళన్" కార్యక్రమంకుఢిల్లీకిబయలుదేరినప్రభుత్వవిప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారితో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కోఆర్డినేటర్ కొత్తగూడెం భద్రాచలం జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు బృందం భారత్ జోడోయాత్ర చేపట్టి దేశంలో అన్ని కులాలు అన్ని మతాలు అన్నగారిన వర్గాలు ప్రజలందరూ బాగాదారి న్యాయ సమ్మేళనం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై బీసీలకు జనాభా ఎంత భాగస్వామ్యం అంత రిజర్వేషన్లు ఉద్యోగ విద్య రాజకీయాలలో భాగస్వామ్యం కల్పించాలని దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేపట్టాలని నరేంద్ర మోడీ పైన ప్రజాస్వామ్య రీతిలో రాహుల్ గాంధీ గారు చేపట్టిన రేపు జరిగే తల్ కటోర స్టేడియంలో సభకు తరలి వెళ్లడం జరిగింది ఈకార్యక్రమంలో పడిగెల ప్రదీప్ సురేందర్ బిక్షం రామలింగం యాదవ్ శ్రీనివాస్ నేత తదితరులు వెళ్లడం జరిగింది

# విశ్వ నరుడు మహాకవి గుర్రం జాషువా సేవలు మరువలేనివి

**జనసముద్రం న్యూస్, జూలై 25**



విశ్వ నరుడు మహాకవి గుర్రం జాషువా సేవలు మరువలేనివని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక
రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అన్నారు.
గురువారం మహాకవి గుర్రం జాషువా 54 వర్ధంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గుర్రం జాషువా భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రాగడ్డ పాడు గ్రామంలోని వీరయ్య లింగమ్మ దంపతులకు 1985 సెప్టెంబర్ 28న జన్మించాడని ఆయన బాల్యంలో చదువుకునే రోజుల్లో అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని కవిత్వాన్ని ఆయుధంగా మలచుకొని సమాజంలోని సాంఘిక అసమానతలపై, కుల వివక్ష పై పోరాడిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన గబ్బిలం ,పిరదౌసి కాంధీశీకుడు, కవి చక్రవర్తి, కవి కోకిల, కవిత విశారద అనే రచనలు చేసి పద్మ భూషణ్ బిరుదులను పొంది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందడం జరిగిందని ,నేటి యువత గుర్రం జాషువా రచనలను కవిత్వాన్ని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు.

# ఆడబిడ్డలకు 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలతో









**- పూర్తి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థకు 6680 కోట్లతో ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.**
**- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**

**జనసముద్రంన్యూస్,యాదాద్రిభువనగిరిజిల్లా**
బియాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్టాండ్ లో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబర్ తొమ్మిదవ తేదీన మహాలక్ష్మి పథకం ప్రారంభించడం జరిగింది.
నాటినుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలు 200 కోట్ల ఉచిత ప్రయాణం పూర్తి చేసుకుని నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థకు 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా చెల్లించిన సందర్భంలో ఉచిత ప్రయాణం చేసిన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాన్ని విజయవంతం చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సన్మానం చేశారు.
ఈసందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు అనునిత్యం ఆర్టీసీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం హర్షణీయమన్నారు.
ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులను ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంకులు మంజూరు
చేయడం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి మహిళలను యజమానులుగా చేయడం గొప్ప విషయమని, మహిళల కోసం గ్యాస్ 500 రూపాయల సబ్సిడీతో ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను మహిళల పేరు మీద తీసుకొచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగాపెట్టుకున్నకాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ రవీందర్ రెడ్డి, కాల్య నాగరాజ్, గుమ్మడల్లి రమేష్, సిరికొండ శివకుమార్, పిట్టల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు ఆధ్వర్యంలో కోట్ల కృష్ణారావు మాస్టర్ కి ఘన సన్మానం.



**జనసముద్రంన్యూస్, జూలై 25**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోనిలింగాపురంగ్రామంలోఎనిమిదేళ్ళపాటుఅంకితభావంతో ఉపాధ్యాయ సేవలు అందించిన కోట్ల కృష్ణారావు మాస్టర్ ఇటీవల బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం రోజు గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ,"కృష్ణారావు ఈ గ్రామంలో విద్యకు కొత్త ఒరవడి తీసుకొచ్చారు. పాఠశాల అభివృద్ధిలో, విద్యార్థుల ప్రగతిలో ఆయన పాత్ర మరువలేనిది"



అని కొనియాడారు.
తల్లిదండ్రులు మాట్లాడుతూ,"మా పిల్లలను తన పిల్లల్లా చూసుకొని, చదువుతో పాటు మంచి మానవీయ విలువలు నేర్పిన గురువు కృష్ణారావు " అని ఆభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ మిత్రులు ఆయనతో కలిసి పని చేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, "అంతటి నిస్వార్థమైన, సహృదయత కలిగిన ఉపాధ్యాయుడు మా బృందానికి తక్కువ కాదు"అనిఅభిప్రాయపడ్డారు. విద్యార్థులు కృష్ణారావు మాస్టర్ కి గీతాలు, పద్యాలతో, చిన్న ప్రదర్శనలతో కృతజ్ఞతను తెలిపారు. వారి కన్నీటి వీడ్కోలు అందరినీ తడిపేసింది.
ఈ కార్యక్రమంలో మాస్టర్ మాట్లాడుతూ:
"లింగాపురంనాకుఎప్పటికీగుర్తుగామిగిలిపోతుందని, ఇక్కడి పిల్లలు, ఇక్కడి ప్రజలు నాకు కుటుంబ సభ్యుల్లా గుర్తుంటారని, మీరు ఇచ్చిన ప్రేమను జీవితాంతంగుర్తుంచుకుంటాను"అని భావోద్వేగంతో అన్నారు.
ఈ కార్యక్రమం అంతా ఒక భావోద్వేగాల సముద్రంలా కొనసాగి, స్మరణీయంగా ముగిసిందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు కృష్ణ రావు మాస్టర్ ని దుశ్యాలువాలతో సత్కరించి, ఘనంగా వీడ్కోలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ సైదారావు, సుమతి మేడం, విద్యా వాలంటరీ పి.సుందర్రావు, గ్రామ సర్పంచి వెంకయ్య, నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, రేషన్ డీలర్ రమేష్, గాజుల నరసయ్య, ఎస్. అమరయ్య, గొర్రె వీరయ్య, గోగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.